సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శనివారం 21 డిసెంబర్ 2024 : పేజీలు 8

# జిల్లాల లక్ష్య సాధనకు కృషి చేయాలి..!

**జిల్లా కలెక్టర్ డా.. శ్రీధర్ చెరుకూరి**
**26 నుండి కేంద్ర మంత్రి డా. జితేంద్ర సింగ్ జిల్లాలో పర్యటన..**



కడప, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనలో భాగంగా.. ఆయా జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సంబంధిత జిల్లా కలెక్టర్లతో నీతి ఆయోగ్ సీఈవో వీసీ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు డిఆర్వో విసవేశ్వర నాయుడు, జెడ్పి సీఈవో ఓబులమ్మ హాజరయ్యారు. విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ "నీతీ ఆయోగ్" ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన ఆకాంక్ష జిల్లాల్లో భాగంగా వైఎస్ఆర్ జిల్లాలో సామాజిక స్థాయిని ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడంలో పురోగమనంలో ఉన్నామన్నారు. సంబంధిత శాఖలు అన్ని పారమీటర్లలో 100% లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వైఎస్ఆర్ జిల్లా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఆకాంక్ష బ్లాకుల లక్ష్యసాధనలో భాగంగా సికే దిన్నె, జమ్మలమడుగు మండలాల్లో అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఆకాంక్ష జిల్లా, బ్లాకుల ఆశయ సాధన లక్ష్యాలను సంతృప్త స్థాయిలో.. సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా క్షేత్ర స్థాయిలో కృషి చేయాలన్నారు.

**26 నుండి కేంద్ర మంత్రి డా. జితేంద్ర సింగ్ జిల్లాలో పర్యటన..**

లియాస్పిరేషన్‌లో భాగంగా జిల్లాలో జరుగుతున్న ప్రగతిపై సమీక్షించేందుకు కేంద్ర మంత్రి డా. జితేంద్ర సింగ్ జిల్లాలో పర్యటించనున్నారని.. ఆయన పర్యటనను జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26 నుండి 28వ తేదీ వరకు మూడు రోజుల పాటు.. సికే దిన్నె, పెండ్లిమర్రి, జమ్మలమడుగు మండలాల్లో క్షేత్రస్థాయిలో జరిగిన, జరుగుతున్న ప్రగతిని ఆయన పరిశీలిస్తారన్నారు. కేంద్ర మంత్రి పర్యటన కోసం... హెల్త్ అండ్ న్యూట్రిషన్, ఎడ్యుకేషన్, వ్యవసాయం - అనుబంధ రంగాలు, ఆర్థిక రాబడులు - స్కిల్ డెవెలప్ మెంట్, కనీస మౌలిక సదుపాయాల కల్పన.. మొదలైన రంగాల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతి నివేదికలను ఆయా శాఖల అధికారులు సిద్ధం చేసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

### మద్యం మత్తులో ...

# యువకులు బాహా బాహి..!

**కత్తులతో రాళ్లతో విశిక్షణా రహితంగా దాడి. భయాందోళనలో పరుగులు తీసిన ప్రజలు.**



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేలు పట్టణంలోని మైదుకూరు రోడ్డు నూతనముగా ఏర్పాటు చేసిన గౌరీ సాయి మద్యం దుకాణం వద్ద శుక్రవారం మద్యంబాబుల వీరంగం సృష్టించి కత్తులతో రాళ్లతో పరస్పరం దాడి చేసుకున్న సంఘటన తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకెళితే మైదుకూరు రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గౌరీ సాయి మద్యం దుకాణంలో మల్లి, జాఫర్, తేజ, వాసు. కళ్యాణ్ మరి కొంత మంది స్నేహితులు మద్యం విపరీతంగా సేవించిన జాఫర్, మల్లిల మధ్య మాట మాట పెరగడంతో మద్యం మత్తులో ఉన్న యువకులు మద్యం దుకాణంలోనే గొడవ పడుతుండడంతో పక్కన మద్యం సేవించేవారు సర్ది చెబుతున్నప్పటికీ వారి మాటలు లెక్క చేయకుండా ఆ యువకులు బ్రాందీ షాపు లోపల నుంచి ఘర్షణ పడుతూ వచ్చి మద్యం దుకాణం షాప్ ముందు భాగంలో మద్యం మత్తులో ఉన్న యువకులు కేకలు వేస్తూ కత్తులు రాళ్లతో వీరంగం సృష్టిస్తూ విచక్షణారహితంగా కత్తితో దాడి చేయగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. యువకులు ఘర్షణ పడుతున్న సమయంలో రోడ్డు మార్గాన వెళ్లే ప్రజలు వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురై పరుగులు తీశారు. ఈ ఘర్షణలో కత్తితోదాడి చేయడంతో ఒకరికి తీవ్రంగా రక్త గాయాలు అవడంతో అనంతరం వారి స్నేహితులు చుట్టుపక్కల వారు గాయపడిన వ్యక్తులను ఆటో వాహనం ద్వారా బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది గాయపడిన వారికిప్రథమ చికిత్సలు చేశారు. పట్టణంలో నిర్వహిస్తున్న ఆ బ్రాందీ షాపుకి మద్యం షాపు లోపల తాగేందుకు అనుమతులు లేకపోయినప్పటికీ. మద్యం దుకాణం నిర్వహించే యజమానులు కూటమి నాయకుల అండ దండలలు పుష్కలంగా ఉండడంతో బద్వేల్ పట్టణంలోమద్యం షాపులల్లో విచ్చలవిడిగా మద్యం తాపిస్తున్నారు. మద్యం ప్రియుల కోసం మద్యం దుకాణ యజమానులు బార్లను తలపించే విధంగా ఏర్పాటుచేసి నిర్వాహకులు వ్యాపారం నిర్వహిస్తున్న విషయం బద్వేల్ ఎక్సైంజ్ అధికారులు తెలిసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోక పోవడం పట్ల పలు

# కానిస్టేబుల్ వేధింపులు తాళలేక విద్యార్థి ఆత్మహత్యాయత్నం

## పరిస్థితి సీరియస్‌గా ఉందని వైద్యులు నిర్ధారణ



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ రాయచోటి అర్బన్ పోలీసు స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ వేధింపులు తాళలేక విద్యార్థి రామాంజనేయులు గుళికల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం నాడు చోటు చేసుకుంది. విద్యార్థి బంధువుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాయచోటి మండలం మాధవరం గ్రామం కంచరపల్లె కాలనీకి చెందిన కలవపల్లి రామాంజనేయులు శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. విద్యార్థి తల్లిదండ్రులు జీవనాధారం నిమిత్తం కువైట్ కు వెళ్లినారు. గురువారం కానిస్టేబుల్ మాధవరం గ్రామం కంచరపల్లెకు వచ్చి రామంజనేయులను ఇంటి నుంచి బయటకు లాక్కొచ్చి ఓ అమ్మాయి నుంచి బంగారం తీసుకొచ్చావని నానా దుర్భాషలాడినట్లు బంధువులు తెలిపారు. సార్ నాకు ఏమి తెలియదు అని చెప్పిన కూడా కానిస్టేబుల్ వినకుండా కొట్టినట్లు తెలిపారు. వెంటనే రామాంజనేయులు మనస్థాపానికి గురై ఇంటిలోనికి వెళ్లి గుళికల మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు బంధువులు తెలిపారు. వెంటనే బంధువులు రాయచాటిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి పరిస్థితి సీరియస్ గా ఉందని పెద్దాసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. వెంటనే తిరుపతిలోని సంకల్ప ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి పరిస్థితి సీరియస్‌గా ఉందని చెప్పారు. ఈ విషయమై రాయచోటి అర్బన్ సిఐ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా ఆ విషయం నాకు తెలియదని, ఎటువంటి ఫిర్యాదు రాలేదని చెప్పారు.

# ఆక్రమణలపై 'ఉక్కుపాదం'

**ఆర్ అండ్ బీ స్థలంలో రేకుల షెడ్లు తొలగింపు**
**దూకుడు పెంచిన రెవెన్యూ,పోలీసు అధికారులు**
**హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం**



గాలివీడు, మేజర్ న్యూస్ ఆర్ అండ్ బీ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్లు,నిర్మాణాలను నేలమట్టం చేసి అధికారులు దూకుడు పెంచారు. అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన అధికారులు ఉక్కుపాదం మోపుతూ గట్టి హెచ్చరికలు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే గాలివీడు పట్టణంలోని గేటు నాలుగురోడ్ల కూడలిలో సర్వే నంబర్ 2266 లో ఉన్న 1.80 యకరాలు భూమిలో ఆక్రమణ నిర్మాణాలు,దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు.ఇదే తరుణంలో స్థానికుల ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్,ఆర్డీఓ ఆదేశాల 8లో

# తిరుమల పాదయాత్ర భక్తులకు సంఘీభావం తెలిపిన చైర్మన్



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల నుండి తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు అద్దాలమర్రి వద్ద పులివెందుల పురపాలక చైర్మన్ వరప్రసాద్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఉదయం తెల్లవారుజామున పులివెందులలో కొలువై ఉన్న పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో తిరుమల పాదయాత్రకు బయలుదేరుతున్న భక్తులు వెంకన్న స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుమల పాదయాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రతి సంవత్సరం పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని వాటిలో భాగంగా ఈ సంవత్సరం కూడా యధావిధిగా భక్తుల ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల కు చెందిన పాదయాత్ర భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు ముగింపు కార్యక్రమం




గోపవరం, మేజర్‌న్యూస్ : గోపవరం మండలం మడకలవారి పల్లె లో ఉన్న డా.బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల విద్యాలయంలో 'నేచురల్ ఎనర్జీ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు ముగింపు కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ సునిత గారి అధ్యక్షతన విద్యార్థులకు జరిగినది. ఈ సంబర్భంగా విద్యుత్ శాఖ ఏ ఈ యం చిన్నయ్య గారు విద్యార్థులకు ఇంధన పొదుపు, ఇంధన వనరుల వినియోగం వల్ల కలిగే లాభ నష్టాలు గురించీ విద్యార్థులకు వివరించారు. సహజ వనరుల వినియోగం తగ్గించి ప్రత్యామ్నాయ మార్గాలైన సోలార్ ఎనెర్జీ, విండ్ ఎనెర్జీ వంటి వాటి వినియోగించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ గారు విద్యార్థుల చేత ప్రతి యునిట్ వృధా కాకుండా వినియోగించుకుంటాం అని ప్రమాణం చేయించారు. ఈ కార్యమానికి నేచురల్ ఎనర్జీ ఎకనామిక్ డివలప్మెంట్ సొసైటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు ఎండిఆర్ కె.బాబు రావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏడు మంది జూదరులు అరెస్ట్



వేంపల్లె, మేజర్‌న్యూస్ : వేంపల్లి పట్టణ పరిధిలో ఉన్న చింతల మడుగు పల్లి గ్రామ సమీపంలో ఏడు మంది జూదం ఆడుతుండగా పట్టుబడినట్లు ఎస్సై తిరుపాల నాయక్ తెలిపారు. శుక్రవారం సిఐ సురేష్ రెడ్డి ఆదేశాల మేరకు తమ సిబ్బందితో కలిసి జూదర స్థావరాలపై దాడులు నిర్వహించారు. చింతల మడుగు పల్లి గ్రామ సమీపంలో ఉన్న చెట్ల పొదలలో 7 మంది జూదం ఆడుతుండగా వారిని పట్టుకుని అరెస్టు చేశామన్నారు. అంతేకాకుండా వారి వద్ద నుండి రూ 2300 నగదును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఎంతటి వారైనా సరే ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిని నేడు శనివారం కోర్టుకు హాజరు పరిచిద్దామని తెలిపారు.

# మాజీ సీఎం వైయస్ జగన్ జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

చింతకొమ్మదిన్నె :మేజర్ న్యూస్, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం నాడు పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్టు వైఎస్ఆర్సిపి మండల యూత్ నాయకుడు గజ్జల ఈశ్వర్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ స్థానిక కడప రాయచోటి రింగ్ రోడ్ లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు, అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య కేక్ కటింగ్ నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు, అందువలన ఉదయం 9 గంటలకు నాయకులు కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# గోకులం షెడ్లను పరిశీలించిన ఎంపీడీవో :కుళాయి బాబు

చింతకొమ్మదిన్నె : మేజర్ న్యూస్, గోకులం షెడ్లను త్వరిగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుళాయి బాబు,శుక్రవారం నాడు స్థానిక బుగ్గలపల్లి పంచాయతీ నందు గోకులం షెడ్లను పరిశీలించి తగు సలహాలు సూచనలు అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా మండలానికి 25 గోకులం షెడ్లు మంజూరయ్యాని వీటిలో 22 షెడ్లను ప్రారంభించగా, 13 షెడ్లు పూర్తయ్యాయని మిగిలినవి త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

# దోమల నివారణకు ఫాగింగ్

పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : దోమల నివారణ చర్యలో భాగంగా పులివెందుల పట్టణ పరిధిలో పలు ఏరియాలలో ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాటిలో భాగంగా సోమవారం పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని బయమ్మ తోట వార్డు సచివాలయం నందు కమిషనర్ డి. రాముడు ఆదేశాలకు మేరకు సాయంత్రం దోమల నివారణ చర్యలలో భాగంగా బయమ్మ తోట వార్డు సచివాలయ నందు ఇంచార్జ్ శానిటేషన్ సెక్రటరీ అయిన సతీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మునిసిపల్ సిబ్బంది ఫాగింగ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మద్యం మత్తులో ...

# యువకులు బాహా బాహి..!

(మొదటి పేజీ తరువాయి)



విమర్శలు వినిపిస్తున్నాయి. చుట్టుపక్కల నివసించే ప్రజలు ఆ ప్రదేశంలో బ్రాందీ షాపు ఏర్పాటు చేసిన గురించి తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం ఇప్పటికైనా సంబంధిత అధికారులు మద్యం షాపులు తనిఖీ చేసి లోపల మద్యం తాగించకుండా చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుకుంటున్నారు నడిరోడ్డు పైనే బాహాబాహీకి దిగిన మందుబాబులు విషయం తెలుసుకున్న పోలీసులు విచారణ చేపట్టినట్టు విశ్వసనీయ సమాచారం.



# అమ్మవారిశాలలో ధనుర్మాస పూజలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక మెయిన్ బజార్లో ఉన్న వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ధనుర్మాస పూజలు ఆలయంలో ప్రతిరోజు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవికి ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ప్రతిరోజు ఉదయం 5గంటలకు ఏకా వర్తి,ద్వితీయా వర్తి, తృతీయా వర్తి,పంచా వర్తి, నక్షత్ర, రథ,కుంభ,మహా మంగళ హారతులు వేద మంత్రోచ్చరణతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ధనుర్మాసం మొదటి శుక్రవారం పురస్కరించుకుని మూల విరాట్ అమ్మవారు భ్రమరాంబ అలంకారంలో దర్శనమిచ్చారని తెలిపారు. ఉత్సవ మూర్తి అమ్మవారు ఉన్ని వస్త్రాలంకరణలో భ్రమరాంబగా అలంకరించారు.ఇలా ధనుర్మాసంలో ప్రతి శుక్రవారం ప్రత్యేక అలంకారం చేసి విశేష పూజలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారని తెలిపారు.అలాగే వాసవి మాతను పల్లకిలో కూర్చోబెట్టి భుజాల మీద ఎత్తుకొని ఆలయంలో ప్రాకారోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. వేంపల్లె పట్టణ ఆర్యవైశ్య మహిళలు కుంకుమ పూజ,కుంకుమార్చన, లలితా సహస్ర నామాలు,వాసవి అష్టోత్తర నామావలి పారాయణం చేశారు. అనంతరం భక్తులకు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల హరి కృష్ణ, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం,ఆర్యవైశ్య మహిళా మండలి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూఏసీఈపి నందు రెండు రోజుల జాతీయ సదస్సు



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందులలోని జేఎన్టీయూ ఏసీఈపి నందు రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించారు వాటిలో భాగంగా ఆశర్య 2కె24-25ను ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్ విద్యార్థులను ఉద్దేశించి సదస్సు యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగినది, ముఖ్య అతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే.శేష మహేశ్వరమ్మ సివిల్ విభాగం నందు గల విజ్ఞానం, సాంకేతికను ఎలా పెంపొందించుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలు మూలల నుండి దాదాపు 200 విద్యార్థులు హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమంలో "3 డి మాక్స్- ఆటో కార్డు మీద విద్యార్థులకు రెండు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఏం.సూర్యనారాయణ రెడ్డి, పేపర్ ప్రజెంటేషన్ అతిథిగా ఎస్.వి.వి. ప్రసాద్, ఏఐటిఎస్ రాజంపేట, సదస్సు ఇంచార్జ్ ఎన్. మురళీమోహన్ సివిల్ విభాగ అధ్యాపక, అధ్యాపకేత్ర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధుల కింద చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నల్లారి.!



పీలేరు మేజర్‌న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు నియోజవర్గ స్థాయి లో ప్రమాదాలు, అనారోగ్యం భారిన పడి మంచం పట్టిన అర్హులకు ముఖ్య మంత్రి సహాయ నిధి కింద 12 మందికి చెక్కులు అందజేసిన, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అనారోగ్యంతో కొంతకాలంగా మంచం పట్టిన వారికి వైద్య ఖర్చులు నిమిత్తం ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆశ్రయించడంతో ముఖ్యమంత్రి పేషీ నుండి నిధులు మంజూరు చేశారు. నిధులు రావడంతో కలికిరి తమ స్వగ్రామం నగిరిపల్లి లో శుక్రవారం బాధితు లకు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చెక్కులు పంపిణీ చేసి బాధితులకు ఊరట కల్పించారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ నియోజవర్గ స్థాయిలో టిడిపి కార్యకర్తలు శ్రేణులు అభిమానులు 100 రూపాయలు సభ్య త్వం చెల్లిస్తే ఏలాంటి ప్రమా దాలు జరిగిన చంద్రన్న భీమా వర్తిస్తుందని ఆయన తెలియజేశారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో 76 లక్షల 90 వేల మంది సభ్యత్వం పొందారని దేశంలోనే ఏ పార్టీకి లేనంత బలం తెలుగుదేశం పార్టీకి ఉన్నట్లు సభ్యత్వాలతోనే రుజువైందని ఆయన కార్యకర్తలకు సూచించారు. సభ్యత్వం పొందేందుకు ప్రతి ఒక్కరికి వాట్సప్ గ్రూపులో అందరికీ అందుబాటులో తెలుగుదేశం పార్టీ పొందు పరిచిందని కార్యకర్తలు శ్రేణులు అభిమానులు వారి కుటుంబ సభ్యులు అంద రూ సభ్యులుగా చేరాలని, డిసెంబర్ 30 వరకే గడువు ఉంటుందని ఆయన తెలియజేశారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు కు శ్రీకారం చుట్టిందని భవిష్యత్తులో మరిన్ని పథకాలు ప్రజలకు చేరువవు తాయని ఆయన తెలిపారు.అర్హులైన వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం చేసుకున్నందుకు టిడిపి తరపున చెక్కులు రావడం సంతోషకరమని కిషోర్ కుమార్ రెడ్డికి అందరూ ధన్యవాదాలు తెలిపారు.


## చినుకు పడితే అడుగు బయట పెట్టలేము

### టిడిపి నాయకుడు దేవగిరి సుబ్బ నరసయ్య



నందలూరు మేజర్‌న్యూస్: నంద లూరు మండలంలో గల నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న మనోరం జన్‌నగర్ (సుబ్బారావు టిఫిన్ ప్రక్క)లో చిన్న వర్షం కురిసిన రోడ్డు లో తురగ లేక పోతున్నాము అని తెలుగు దేశం పార్టీ నాయకుడు దేవగిరి సుబ్బణనరసయ్య ఆవే దన వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీలో ఎక్కడ రోడ్లు లేనిచోట సి సి రోడ్లు వేయాలని నిధులను మంజూరు చేస్తుంటే దానికి భిన్నంగా మండల అధికారులు ఉన్న రోడ్ల మీద రోడ్లు వేయటం ఏమిటో అర్థం కావడం లేదు. మా కాలనీ లో ఉన్న ప్రజలు పంచాయతీకి పన్నులు చెల్లిచడం లేదా మేము వేరే పంచాయతీ చెందిన వాళ్ల మా? అర్థం కానీ పరిస్థితిలో ఉన్నాం. రెండు సంవత్సరాల నుండి మాకు సీసీ రోడ్డు వేయమని ఎంపీడీవో కార్యాలయం పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయింది. అప్పట్లో పంచాయతీ కార్యదర్శి ఉన్న రోడ్లపైనే రోడ్లు వేసి బిల్లులు చేయడం జరిగిందని మేము అడగగా వచ్చే దపాలో వేస్తాము అని చెప్పి, ప్రస్తుతం కూడా మాకు రోడ్లు కేటాయించక పోవడం కాకుండా ఉన్న రోడ్లపైనే తిరిగి రోడ్లు వేసే పని చేస్తున్నడం ఆశ్చర్యాన్ని కలిగిస్తు న్నాయని తెలుగుదేశం పార్టీ నాయకుడు దేవగిరి సుబ్బ నరసయ్య ఆరోపిస్తు న్నారు. బిల్లులు జమ చేసుకునేందుకు లేక వచ్చిన నిధులను పక్కదోవ పట్టిం చేందుకా ..? దీనిపైన పై స్థాయి నాయకులు దాకా తీసుకెళ్తానని సమస్య ఉన్న చోట రోడ్లు వేయాలి. అంతే గాని వారి స్వలాభం కోసం రోడ్లు ఉన్నచోట వేసు కొని బిల్లులను కాజేయాలను కోవడం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నిస్తు న్నారు. ఇప్పటికైన అవసరం ఉన్న చోట రోడ్లు వేయాలి అని ఆయన అన్నారు.

## సిఎన్ఆర్ కాలేజీని వరించిన జాతీయ అటల్ అఛీవ్-మెంట్ అవార్డు




పీలేరు మేజర్ న్యూస్ టాప్ నోచ్ ఫౌండేషన్ వారి ఆద్వర్యంలో న్యూ డిల్లీ లో జరిగిన అటల్ సమ్మాన్ సమరోహ్ కార్యక్రమంలో ఆజ్ తక్, ఇండియా న్యూస్ మరియు మేడ్ గేట్ టుడే సంయుక్తంగా నిర్వహించిన అటల్ అఛీవ్-మెంట్ అవార్డు 2024కిగాను ఉత్తమ సేవలు అందించిన వివిధ రంగాల వారికి ఎక్స లెన్స్ అవార్డులను అందించారు. ఆంధ్రప్రదేశ్ నుండి విద్యారంగంలో పీలేరు లోని సిఎన్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ కి శుక్రవారం "నేషనల్ అవార్డ్ ఫార్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ" అవార్ధును ప్రధానం చేసినారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిధులుగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రాంపాల్ మేఘవాలే, గృహనిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రి త్వ శాఖఖాన్ సాహు, కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల శాఖ సహాయ మంత్రి రక్షా ఖడ్స్, ప్రముఖ నటి కాజల్ అగర్వాల్, రాజస్థాన్ మాజీ గవర్నర్ కలరాజ్ మిశ్రా ఎన్జీవి ఇటలీకి ప్రెసిడెంట్ సీఈఓ రోసా బరోని చేతులు మీదుగా ఈ అవార్డును స్వీకరించారు. ఈఅవార్డు మరింత బాధ్యతను పెంచిం దని కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు.

## విశ్వం కళాశాలలో లింక్డ్ ఇన్ పై అవగాహన సదస్సు





కురబలకోట, మేజర్‌న్యూస్ : అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజ నీరింగ్ కళాశాలలో ప్రముఖ ఫేస్ అకాడమీ వారిచే శుక్రవారం నాడు లింక్డ్ ఇన్ పై అవగాహన సదస్సు నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి తెలిపారు.ఫేస్ అకాడమీ నుంచి ట్రైనర్స్ ఆకాంక్ష మరియు సాయిలక్ష్మి కళాశాలకు విచ్చేసి ఎంబీఏ మరియు ఎంసిఏ విభాగానికి చెందిన విద్యార్థులకు లింక్డ్ ఇన్ ప్రయోజనాలు,లింక్డ్ ఇన్ వాడటం వలన విద్యార్థులు ఎలా వారి కెరీరులో ఎలా అభివృద్ధి చెందొచ్చునని,వివిధ కంపెనీల లో జాబ్స్ ఉన్నాయా లేవా అని ఎలా పరిశీలించాలని,విద్యార్థుల నైపుణ్యాలు మరియు విజయాలను ప్రపంచానికి చూపి వారికి ఎం.ఎన్.సి కంపెనీలలో ఉద్యోగాలు రావడానికి లింక్డ్ ఇన్ ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాల్గొన విద్యార్థులకు ఫేస్ అకాడమీ వారి సహకారంతో లింక్డ్ ఇన్ ప్రీమియం అకౌంట్ ఆరునెలలపాటు పూర్తి ఉచితంగా ఇస్తునట్టు ప్లేసెమెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫేస్ అకాడమీ ట్రైనర్స్ ఆకాంక్ష,సాయిలక్ష్మి ,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,ప్లేసెమెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్,ఎంబీఏ ఎంసిఏ డిపార్ట్మెంట్లకు చెందిన అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతదేశ మూల సంస్కృతిని కాపాడుకుందాం

### భారతీయ అంబేద్కర్ సేన




రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్ సశాస్త్రీయమైన భారతదేశ మూల సంస్కృతిని కాపాడుకుందాం అని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి పల్లం తాతయ్య కోరారు.భారతీయ అంబేద్కర్ సేన 13 వ వార్షికోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లాకేంద్రం రాయచోటి లోని అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ దేశ మూల సాంస్కృతి పరిరక్షించడానికి వేల సంవత్సరాలుగా కొన సాగు తున్న భారతీయ సామాజిక,న్యాయ పోరాట ప్రస్తానానికి కొనసాగిం పుగా ఆవిర్భవించిన దేశభక్తియుత విప్లవ విశాల వేదిక" భారతీయ అంబేద్కర్ సేన"( బాస్)అని అన్నారు.శాంతియుత పరివర్తన, రక్తపాత రహిత విప్లవం ద్వారా సమతా సద్దమ్మ రాజ్యాన్ని స్థాపించాలన్న అంబేద్కర్ మహాశ యుని ఆశయమే అజెండాగా పనిచేయడానికి 13 సంవత్సరాల క్రితం భారతీయ అంబేద్కర్ సేన (బాస్) ఆవిర్భవించిందాన్నారు. 29 న మదనపల్లి పట్టణం లో జరగబోయే భారీ సభలో కులదహనం కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో అంబేద్కర్ ఆశయ సాధాన కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజ నేయులు, ఉపాధ్యక్షులు మూడే శంకర్ నాయక్, భారతీయ అంబే ద్కర్ సేన నియోజక వర్గ నాయకులు సి రమేష్ బాబు, సి పామయ్య, పి సహదేవ, బి సుధాకర్, పి పవన్ కుమార్, జె చంద్ర మౌళి, సురేంద్రబాబు, జె మహేష్ పాల్గొన్నారు.

## గౌడ కార్పొరేషన్ ఛైర్మెన్‌ను సన్మానించిన అభినేత్ర



అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్‌న్యూస్ గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తిని టిడిపి యువ నాయకులు జి.అభినేత్ర ఘనంగా సన్మానించారు. శుక్రవారం అభినేత్ర నివాసానికి వచ్చిన గౌడ ఛైర్మెన్ ను సాదరం గా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అభినేత్ర మాట్లాడుతూ గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఎన్నికైన వెంకట గురుమూర్తి తమ నివాసానికి రావడం చాలా ఆనందంగా ఉందనీ, ఆయన ఆధ్వర్యంలో గౌడ వర్గానికి మంచి జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోతుగంటి పీరయ్య , మొవ్వా లక్ష్మీ సుభాషిణి,వల్లూరు కిరణ్ పాల్గొన్నారు.

## రాఘవ రాజుపురంలో మేకలకు వైద్య శిబిరం

### సూర్య వార్తకు స్పందించిన అధికారులు

రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ రైల్వేకోడూరు మండలంలోని రాఘవరాజపురం దళితవాడ నందు శుక్రవారం సర్పంచ్ ఆర్‌విరమణ ఆధ్వర్యం లో మేకలకు పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ గ్రామంలో మేకలు అనారోగ్యం తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న వైద్య సిబ్బంది స్థానిక సర్పంచ్ ఆర్ వి రమణ ఆదేశాల మేరకు గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దాదాపు 50 మేకలకు పైగా వైద్యం అందించి వాటికి సూదులు అందజేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఇటీవల కాలంలో మేకలు అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంలో స్పందించిన అధికారులు వేగవంతంగా మేకలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 18 నెలలకే బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన రాజంపేట బుడతడు

రాజంపేట,మేజర్ న్యూస్: ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వరల్డ్ కింగ్స్ టాప్ రికార్డ్స్ సాధించాడు రాజంపేట కు చెందిన బుడతడు.వివరాల్లోకి వెళితే రాజంపేట పట్టణంలోని ఈడిగ పాలెం లో నివాసం ఉంటున్న షేక్. ముజీబ్, షేక్. మసుధ బేగం దంపతుల కుమారుడు మహమ్మద్ 1 సంవత్సరం 8 నెలలకే 27 వెజిటేబుల్స్, పండ్లు, జంతువులను, వాహ నాలు, స్వాతంత్ర సమరయోధులు, శరీరంలోని అవయ వాలు, నటులను, 19 రకాల ఆట వస్తువులను, 14 రకాల ఆకృతులు, 8 రకాల కారు వీడి భాగాలను పైన తెలిపిన వాటిని అతి చిన్న వయసులో గుర్తించినందుకు 20 24 నవంబర్ 30వ తేదీ ఇండియా బుక్ ఆఫ్ రికార్డుకు అర్హత సాధించాడు. డిసెంబర్ 19వ తేదీన ప్రశంస పత్రం, మెడల్స్ అందుకున్నట్లు తల్లితండ్రులు తెలిపారు.



# ఉద్యోగులు ఐక్యంగా ఉంటే దేనినైనా సాధించవచ్చు

## గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి






రాజంపేట, మేజర్‌న్యూస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నద్యోగులు అందరూ ఐక్యంగా ఉంటే దేనినైనా సాధించవచ్చునని ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి తెలిపారు. రాజంపేటలో నూతనంగా నిర్మించిన నాన్ గెజిటెడ్, గెజిటెడ్ అధికా రుల సంఘం భవన సముదాయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై భవన సముదాయాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాజంపేట ఎన్జీవో సంఘం నాయకులు ఉద్యోగులు ఐక్యంగా ఉండటం వల్లే ఈరోజు ఇంత పెద్ద భవనాన్ని రాజకీయ నాయకులకు సంబంధం లేకుండా ఇక్కడ నిర్మించారని తెలిపారు. గతంలో ఉన్న భవనం శిథిలా వస్తుకు చేరడంతో దానిని తొలగించి నూతన కాంప్లెక్స్ ను నిర్మించడం చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. ప్రతి మండలంలో ఇదే విధంగా ఉద్యోగులందరూ ఐక్యతగా ఉండి ఇలాంటి భవనాలను నిర్మించుకుంటే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఉద్యోగస్తులకు చాలా అన్యాయం జరిగిందని తెలిపారు. ఈ ప్రభుత్వంలో ఉద్యోగస్తులకు న్యాయం జరుగుతుందని ఆశిస్తూ ఎదురుచూస్తున్నామని చెప్పారు. నాన్ గెజిటెడ్, గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.వి శివారెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురుషోత్తమ నాయుడు, వైస్ ప్రెసిడెంట్ వై ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి.రవికుమార్, రాజంపేట తాలూకా అధ్యక్షులు ఎస్ వెంకట రమణ, కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, అసోసియేట్ ప్రెసి డెంట్ ఓ వి శివారెడ్డి, ట్రెజరర్ ఎం వరదయ్య, రాజంపేట తాలూకా ఎన్జీవో వైస్ ప్రెసిడెంట్ లు ఎస్ రామానుజులు కే కిరణ్ ఎం హరి ప్రసాద్‌బాబు బి.శ్రీనివాసరాజులు, జాయింట్ సెక్రటరీలు వై ఎం వి విజయకుమారి, పి సుబ్బరాయుడు, పి వెంకటేష్, మహేష్ మోడీ, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, రాజంపేట ప్రాంతంలోని ఏపీ ఎన్జీవో ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఏపీ ఎన్జీవో రాష్ట్ర నాయకులకు ఘన స్వాగతం**

రాజంపేటలో నూతనంగా నిర్మించిన ఏపీ ఎన్జీవో భవన సముదాయాన్ని ప్రారంభించేందుకు రాజంపేట విచ్చేసిన ఏపీ ఎన్జీవో నాన్ గెజిటెడ్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కే వి శివారెడ్డికి కార్యదర్శి పురుషోత్తం నాయుడుకు వైస్ ప్రెసిడెంట్ వై ప్రసాద్ యాదవ్ కు జిల్లా ప్రెసిడెంట్ బి శ్రీనివాసులకు రాజంపేట ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు ఎస్ వెంకటరమణ, ఓవి శివారెడ్డి, పి. సుబ్బరాయుడు ఇతరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి శాలవాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి నూతనంగా నిర్మించిన ఏపీ ఎన్జీవో భవన సముదాయాన్ని ప్రారంభించారు.

# ప్రజా సమస్యలపై అలసత్వం వద్దు

## తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు




నందలూరు,మేజర్ న్యూస్ ప్రజాసమస్యలపై అలసత్వం వహించ వద్దు అని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.శుక్రవారం నందలూరు మండలం, టీవీ పురం నందు రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించేందుకే ప్రభు త్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని, అధికారులు కూడా ప్రజా సమస్యలపై అలసత్వం వహించ వద్దని, పరిష్కార మార్గాలు ఉండే వాటిని తక్షణమే పరిష్క రిస్తూ ఏవైనా సమస్యలు ఉంటే అర్జీదారులకు స్పష్టంగా వివరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల తాహసిల్దార్, ప్రభుత్వ అధికారులు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, తెలుగు అధికార ప్రతినిధి పరశురాం నాయుడు, పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,గ్రామ అధ్యక్షులు శ్రీనివాసులు,గోపాల్ రాజు, రామాంజి,గంగన్నపల్లె శ్రీనివాసులు,సురేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై ఆర్.కె.రోజా విమర్శలు హాస్యాస్పదం

## - టిడిపీ నాయకులు ఆర్.జె.వెంకటేష్



మదనపల్లె : ఎన్నికల్లో చిత్తుగా ఓడినా నగరి మాజీ ఎమ్మెల్యే ఆర్.కె. రోజాకు ఇంకా బుద్ధి రాలేదని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శించారు.శుక్రవారం పట్టణంలోని నిమ్మన పల్లి సర్కిల్ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ మాజీ ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించడం హాస్యాస్పదంగా ఉంద న్నారు. ఆరు నెలల తర్వాత ఆర్.కే.రోజా కూటమి ప్రభుత్వంపై విమర్శలను చేయడం కుంభకర్ణుడు నిద్రలేచిన చందంగా ఉందని ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారన్నారు.ముఖ్యంగా పెన్షన్లను పెంచి అరియర్స్ తోపాటు అందజేయడం, దీపం పథకం కింద ఉచిత సిలిండర్లు, అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభించడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వం రద్దు చేసిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రిమండలిలో ఆమోదించి ప్రారంభించడం జరిగిందని గుర్తుచేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం విఐపి దర్శన టికెట్లను దొంగగా అమ్ముకున్న చరిత్ర మీదని, అటు వంటి మీకు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసే అర్హత లేదన్నారు.మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి, వైకాపా పార్టీకి ఇకపై ఏపీలో చోటులేదన్నారు. ఇప్పటికైనా రోజా వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని హితవు పలికారు.

# నందలూరు వాసి యూనియన్ డివిజనల్ ప్రసిడెంట్‌గా ఎన్నిక



నందలూరు మేజర్ న్యూస్: సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూని యన్ 54వ ఆన్యువల్ జనరల్ కౌన్సిల్ సమావేశం ఈనెల 19 , 20 తేదీ లలో సికింద్రబాద్ లో నిర్వహించారు. సమావేశంలో నందలూరు కి చెందిన బద్వేల్ మస్తాన్ భాష లోకోపైలట్ ను గుంతకల్ డివిజన్ ప్రెసిడెంట్‌గా ఎన్ను కోవడం జరిగింది. ఈయన యూనియన్ అభి వృద్ధి కొరకు తోటి కార్మికుల శ్రేయస్సు కొరకు ఎంతో పాటుబడ్డారు. ప్రస్తుతం ఈయన రేణిగుంట లోకోపైలట్‌గా గుంతకల్ అసిస్టెంట్ డివిజనల్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. గతంలో డివిజనల్ ప్రెసిడెంటుగా పని చేసిన కె.సుదర్శన్ రాజు పదవి విరమణ కావడం తో ఆయన స్థానంలో మస్తాన్ భాషను ఎన్నుకున్నట్లు జోనల్ కమిటీ వారు తెలిపారు. డివిజనల్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక అయినందుకు నందలూరు బ్రాంచ్ సెక్రటరీ కె.విశ్వనాథ్,చైర్మన్ పి.గోపీనాథ్ మజ్దూర్ యూనియన్ కార్మికులు, నందలూరు ప్రజలు అభినందనలు తెలిపారు.

# డ్రైనేజీ బండ పగిలి వీధిలో మురికినీరు, కట్టడి చేయాలని స్థానికులు ఆరోపణ




రైల్వే కోడూరు(రూరల్)మేజర్ న్యూస్ రైల్వేకోడూరు పట్టణంలో న్యూ కృష్ణానగర్ లో శుక్రవారం డ్రైనేజీ కాలువ పైన ఉన్న బండ పగిలిన కారణంగా మురికి నీరు రోడ్డు మీదకు చెరువును తలపించే విధంగా వీధి లోకి చేరిందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. దారికి అడ్డంగా పాదాచారులకు, వాహన దారులుకు, ఆ రహదారిలో నివాసం ఉంటున్న స్థానికులకు దుర్గంధం వ్యాపిస్తుందని, ఇబ్బందికరంగా మారిందని, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు వేరే వీధిలో నుంచి తిరిగి పోవాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు.వెంటనే పంచాయతీ అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు చొరవ తీసుకుని నియంత్రణ మార్గం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.స్థానికంగా ఉండేవారు ఈ దుర్వాసనకు చెక్ పెడితే తప్ప, ఉండలేకున్నామని వాపోతున్నారు.

# ఎమ్మెల్యే తనయుడిచే సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



మదనపల్లె, మేజర్‌న్యూస్ : పట్ట ణంలోని కురవంకలో నివాసం ఉంటున్న నూర్జహాన్ కుమారుడు బావాజాన్ లివర్ మార్పిడి చికిత్సకు సంబంధించి బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి నందు చికిత్స తీసు కుంటున్నారు. వారికి దాదాపు 10 లక్షల రూపాయలు ఖర్చవుతుంది వైద్యులు తెలిపారు. బావాజాన్ తల్లి వెంటనే మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషాని కలిసి తన కుమా రుడి వైద్యానికి సహాయం అందించాలని కోరారు. సత్వరమే ఎంఎల్ఏ ముఖ్య మంత్రి సహాయనిధి నుండి సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో శుక్రవారం 5 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కును ఎమ్మెల్యే నివాసం వద్ద ఎమ్మెల్యే తనయుడు, తెలుగుదేశం యువ నాయకుడు జునైద్ అక్బరి కుమారుని తల్లి నూర్జహానుకి చెక్కును అందజేశారు.

# చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ల సాధనకు కృషి చేయండి



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాజ్యసభ సభ్యులు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యను ఢిల్లీలోని వారి నివాసంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ,జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ అధికార ప్రతినిధి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మర్యాదపూర్వకంగా కలిశారు.దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎంపీ అధికార నివాసంలో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఒప్పించి బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు సాధించాలని కృష్ణయ్యకు విజ్ఞప్తి చేశారు.గత 45 సంవత్సరాల పోరాటం బిజెపి రాజ్యసభ సభ్యత్వం పొందడంతో దేశంలో బీసీలు అందరూ గర్విస్తున్నారన్నారు.ఇది బీసీ సంక్షేమ సంఘానికి జాతీయస్థాయిలో గుర్తింపు ఇచ్చినట్టేనని పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు భాస్కరాచారి వెల్లడించారు.

# రేపు బెంగళూరులో మిట్స్ పూర్వవిద్యార్థుల కలయిక

కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) పూర్వ విద్యార్థులు కలయికను ఈనెల 22వ తేదీ (ఆదివారం) కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూర్ నగరంలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ మిట్స్ అలుమ్ని వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా బెంగళూరులో గల దేవరబి సన హళ్లి, బెల్లందూరు లోని ఐకాన్ ప్రీమియర్ హెూటల్ నందు ఉదయం 10 గంటలకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. సమావేశానికి కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు పాల్గొనవచ్చునన్నారు. తమ కళాశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ముఖ్యంగా అత్యుత్తమ మల్టీనేషనల్ కంపెనీలలో వివిధ రాష్ట్రాలలో పనిచేస్తున్నారని, ఎంతో అత్యుత్తమ స్థానాలలో ఉన్నారని,వారికి ఒక సమావేశాన్ని ఏర్పాటు కొరకై ఈ సమావేశాన్ని బెంగళూరులో నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు పాల్గొనాలని,వారి జ్ఞాపకాలను గుర్తుచేసుకోవాలని మరియు వారి ఆల్మామేటర్ ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలను పునరుద్ధరించడానికి హృదయపూర్వక అవకాశమని ఆయన అన్నారు.

# ప్రభుత్వ ధరల కంటే ఎక్కువ అమ్మితే చర్యలు తప్పవు

### జిల్లా వ్యవసాయ అధికారి శంకర్ నాయక్



కమలాపురం, మేజర్‌న్యూస్ : డీలర్లు ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ అమ్మితే చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి శంకర్ నాయక్ తెలిపారు శుక్రవారం మండలంలో ఎరువుల దుకాణాలు కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని, కమలాపురం, వల్లూరు మండలాలో ఎరువులు దుకాణాలు తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు దుకాణదారులు చట్టం కు లోబడి వ్యాపారం చేయవలసిందిగా డీలర్లకు తెలిపారు యూరియా ఎం ఆర్ పి ధర కంటే ఎక్కువగా అమ్మ రాదని అలా అమ్మినట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి డీలరు షాపు వద్ద స్టాక్ రిజిస్టరు, బిల్ బుక్, స్టాక్ బోర్డు అందరూ తప్పనిసరిగా ఉంచుకోవాలి అని తెలిపారు. అలాగే స్టాక్ రిజిస్టర్ కు ఎరువుల నిల్వలకు వ్యత్యాసం లేకుండా చేసుకోవాలని తెలిపారు డీలర్లు ఎవరైనా రైతులకు నకిలీ విత్తనాలు మందులు గాని అమ్మ రాదని అలాంటివి కలిగి ఉన్న ఒకవేళ రైతుల నుంచి ఫిర్యాదులు వచ్చిన లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి , సాయిజ్యోతి, వ్యవసాయ విస్తరణ అధికారి పి. దస్తగిరి కమలాపురం వల్లూరు, మండలాల డీలర్లు పాల్గొనడం జరిగినది.

# జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను జయప్రదం చేయండి

### ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్



చెన్నూరు, మేజర్‌న్యూస్ : నేడు జన హృదయ నేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించే సేవా కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలనీ ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక వైసీపీ కార్యాలయం వద్ద ఉదయం 9 గంటలకు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు సేవా కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.


# ఇరిగేషన్ కు ప్రాధాన్యత ఇవ్వాలి

### సీఎంను కలిసిన రామచంద్రారెడ్డి



రాజుపాళెం, మేజర్‌న్యూస్ : రైతాంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఇరిగేషన్ పనులకు ప్రాధాన్యత కల్పించాలని కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరికమిటీ చైర్మన్ ధని రెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు తెలిపారు ఏకగ్రీవంగా కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా మాజీ జెడ్పిటిసి సభ్యుడు తోట మహేశ్వర రెడ్డితో కలిసి సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు కెసీ కాలువ పరిధిలో రైతులకు చివరి ఆయకట్టువరకు సాగునీరు అందించేందుకు కాలువలను మరింత అభివృద్ధి చేసేందుకు సహకారం అందించాలని కోరారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



గోపవరం, మేజర్‌న్యూస్: గోపవరం మండల పరిధిలోని కాలువ పల్లెలో శుక్రవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. సర్పంచ్ పసుపులేటి శ్రీనివాసులుఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు వచ్చిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను కోరారు. కార్యక్రమానికి బద్వేల్ సమన్వయకర్త రితేష్ రెడ్డి హాజరైమాట్లాడుతూ రెవెన్యూ గ్రామ సభలను ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలన్నారు. తమ దృష్టికి వచ్చిన కొద్దిపాటి సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరిస్తున్నామన్నారు. మరికొన్ని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా శుక్రవారంరెవెన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదులలో అందుబాటులో ఉన్న సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించాలన్నారుమరికొన్ని సమస్యలను అతి త్వరలో పరిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. భూములకు సంబంధించిన అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి ఏర్పడిన సమస్యలు అన్నింటిని కూడా పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పసుపులేటి శ్రీనివాసులుఎంపీటీసీ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటిరెడ్డి ప్రభుత్వ మహిళ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నవజీవన్ నిరాశ్రయ వృద్ధులకు దోమతెరలను, స్టీల్ ప్లేట్లను ,టిఫిన్ క్యారియర్లను, పంపిణీ




కడప, మేజర్‌న్యూస్ : కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నవజీవన్ నిరాశ్రయుల వసతి గృహమునందు ఉన్న వృద్ధులకు వితరణ సహాయం అందించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ తమ కళాశాల యొక్క ఎన్ఎస్ఎస్ యూనిట్ 1మరియు యూనిట్ 2 ఆధ్వర్యంలో అనేక సాంఘిక సేవా కార్యక్రమాలను నిరంతరము చేస్తున్నారని అందులో భాగంగా కడప పట్టణంలోని ఎరముక్కపల్లెలో నవజీవన్ నిరాశ్రయ వసతి గృహమునందు ఆశ్రయం పొందుతున్న 30 మంది వృద్ధులకు కావలసిన దోమతెరలను, స్టీల్ ప్లేట్లను, స్టీల్ గ్లాసులను, టిఫిన్ క్యారియర్లను పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మా కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సేవా కార్యక్రమము కళాశాలకు గర్వకారణమని ప్రోగ్రాం ఆఫీసర్లను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లను కోరడం జరిగింది. ఈ నవజీవన్ నిరాశ్రయ వసతి గృహాన్ని నిర్వహిస్తున్న శేఖర్ మాట్లాడుతూ కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు వారి ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో తమ ఆశ్రమానికి వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం తమకు చాలా సంతోషకరమని కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి, డాక్టర్ పి. శచీదేవి, అర్థశాస్త్రదాపకులు డాక్టర్ ఎం.గురు మోహన్ రెడ్డి మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాధకు అంత్యక్రియలు



కమలాపురం, మేజర్‌న్యూస్: అభిట్రస్ట్ ఆధ్వర్యంలో అనాధ వృద్ధుడికి అంత్యక్రియలు నిర్వహించారు, తిప్పలూరుగ్రామంలో ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో గత ఆరు నెలల నుంచి అనాధ ఆశ్రమంలో ఉంటూ సుబ్బరాయుడు (70) జీవనం కొనసాగిస్తూ ఉండేవాడు. ఈ వృద్ధుడు రాజంపేట చెందిన వ్యక్తి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని ఆశ్రమం నిర్వాహకుడు నాగేంద్ర అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎన్ విజయ బాబుకు విషయం తెలుపగా అక్కడికి వెళ్లి సాంప్రదాయ పద్ధతి లో అంతక్రియలు నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ ఎన్ విజయ్ బాబు, నాగేం ద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ అనాధలను అభాగ్యులను ఆదరించడం అన్నం పెట్టడం, అంత్యక్రియలు చేయటం మహా పుణ్యకార్యం అన్నారు, అలాగే ఎవరు లేకుండా మరణించిన వారికి మేమున్నామంటూ అనాధగా కాకుండా సంప్రదాయ పద్ధంగా అంత్యక్రియలు నిర్వహిస్తున్నామని అన్నారు, ఎన్ని కష్టాలొచ్చినా ఎదుర్కొంటూ మానవత్వం కలిగిన మాకు దైవాను గ్రహంతోనే కార్యక్రమాలన్నీ ట్రస్ట్ ద్వారా చేస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో సురేంద్ర, పుల్లయ్య ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# అమిత్ షా ను మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలి

### ఏపీ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చెంచుల డేవిడ్ సత్యరాజు



కడప, మేజర్‌న్యూస్ : ఏపీ రాష్ట్ర మాల మహానాడు (జాకట విజయ్ శేఖర్ వర్గం) ఆధ్వ ర్యంలో కడప జిల్లా అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్య రాజు కొత్త బస్టాండ్ దగ్గర డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలు సరికాదని అంబే ద్కర్ గారిని అవమానించడం సహించమని ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమీషాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం రాక ముందు ఉన్న జీవితాలు భారత రాజ్యాంగం వచ్చిక జీవితాలు ఎలా మారాయో గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా అమిత్ షా మాట్లాడిన మాట అంబేద్కర్ అనికాదు దేవుని తలచుకుంటే స్వర్గానికి పోతారు. అన్నమాట ఆనాడు ఇందిరా గాంధీ గారిని గుడిలోకి రానీయని సమాజంలో పార్లమెంట్లోకి రానిచ్చింది అంబేద్కర్ రాసిన రాజ్యాంగమేనని అన్నారు. అమి షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయన హెూంమంత్రిగా కూర్చున్నావంటే రాజ్యాంగమే అని ఆ రాజ్యాంగం రాసింది అంబేద్కర్ గారేనని గుర్తు చేసుకోవాలన్నారు. అంబేద్కర్ గారిని అవమానిస్తే చూస్తూ ఊరుకోమని వెంటనే క్షమాపణ చెప్పాలని చెప్పకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని డిమాండ్ చేశారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్న వైసీపీ నాయకులు

## ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాష

కమలాపురం, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైనా లలోనే జరిగిన అభివృద్ధిని చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని టిడిపి ముస్లిం మైనార్టీ కడప పార్ల మెంటు అధ్యక్షులు ఖాదర్ భాష తెలిపారు శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ రాఘవరెడ్డి అధ్యక్షతన విలే కరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 3 లక్షల 20 వేల మంది దొంగ పెన్షన్లు తీసుకుంటున్నారు. వారికి నెలకు రూ.120 కోట్లు, ఏడాదికి రూ.1440 కోట్ల ఖర్చు అవుతుంది. అనర్హులైన వారికీ ప్రభుత్వ సొమ్ము ను దోచి పెట్టడమే కాకుండా, ఇలాంటి దొంగ పింఛన్లు తొలిగించి అర్హులైన వారికీ పింఛన్లు ఇవ్వాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం మీద బురద చల్లడం హాస్యాస్పదం అనిపిస్తుందని తెలిపారు. వైసీపీ అధి కారంలోకి రాగానే 2000 పింఛన్ 3000 చేస్తామని చెప్పి 5 సంవత్స రాలలో కంతుల ప్రకారం 3000 ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు అధికారంలోకి రాగానే 3000 పింఛన్ 4000 చేసి ప్రతి నెల సమయానికి ఇవ్వడమే కాకుండా 1 తారీకు సెలవు అయితే ముందు రోజే పింఛన్ అందజేస్తు ప్రజల్లో మంచి ప్రభుత్వం అని పేరు తెచ్చు కోవడం చూసి ఓర్వలేక పోతున్నారనారు వైసీపీ అధికారంలో ఉన్నప్పు డు ఏ ఒక్క చెరువుకు అయినా నీరు తెప్పించి , రైతుల పొలాలకు నీరు ఇచ్చారా, వర్షాలకు పంటలు దెబ్బ తింటే , స్టేజి వేసుకుని ఆమడ దూరంలో నిల్చుని పంటలను పరిశీలించిన మీరు రైతు సమస్యల మీద పోరాటం అనేది ఎంత వరకు నిజమో మీ ఉహలకే వదిలెస్తున్నాం. అన్నారు అధికారంలో ఉన్న లేకున్నా రైతుల సమస్యలు తెలుసుకుని వారికీ అన్ని వేళల నేనున్నాను అని భరోసా ఇవ్వడమే కాకుండా , చెరువులకు నీరు తెప్పించి రైతుల పొలాలకు నీరు అందేలా చేసిన



ఏకైక నాయకుడు మా పుత్తా నరసింహ రెడ్డి , తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ నియోజక వర్గ ప్రజలకు మంచి చేయాలని , కమలాపురం నియోజకవర్గాన్ని అభివృద్దే లక్ష్యంగా మా ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ముందడుగులు వేస్తూన్నారు. అని తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన భూకబ్జాల మీద రైతు సదస్సు పెట్టి , స్థలాలను పోగొట్టుకున్న భూ బాధితుల ద్వారా పిర్యాదులు స్వీకరించి వారి సమస్యలను త్వర లోనే పరిస్కారం చేసి కబ్జాలకు గురైన స్థలాలను బాధితులకు అంద జేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అధికారంలో ఉంటె ప్రజలను పట్టించుకోని మీరు ఇప్పుడు అధికారం లేకపోయేసరికి ప్రజలు ,సమస్యలు ,అంటూ గగ్గోలు పెడుతూ కూటమి ప్రభుత్వం మీద విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమో మీకే తెలియాలన్నారు ప్రజల నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ , ప్రజలకోసమే నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బిల్లులు లేని సరుకులు రవాణా చేస్తున్న వాహనాలను సేల్ టాక్స్ అధికారులు తనిఖీ

## జరిమానాలు విధించిన డిప్యూటీ అసిస్టెంట్ సేల్ టాక్స్ అధికారి ఈశ్వరమ్మ

పులివెందుల, మేజర్‌న్యూస్ : ఎటువంటి బిల్లులు లేకుండా వ్యాపార సముదాయాల సరుకులు రవాణా చేస్తున్న వాహనాలను డిప్యూటీ అసిస్టెంట్ సేల్ టాక్స్ అధికారి ఈశ్వరమ్మ ముమ్మరంగా నిర్వహించారు. వివరాలు లేక వెళితే జనరల్ స్టోర్ కి సంబంధించిన వస్తువులు వేంపల్లి నుంచి విత్‌అవుట్ బిల్లులతో వేంపల్లికు సంబంధించిన టీ.కే.నరసింహులు అనే వ్యాపా రస్తుడు గత కొద్ది రోజులుగా ఇన్వాయిసులు బిల్లు లేకుండా విత్‌అవుట్ బిల్లుతో వ్యాపారం కొనసా గిస్తున్నారు. వీటికి సంబంధించిన రాబడిన సమాచారం మేరకు సేల్ టాక్స్ అధికారులు స్థానిక ఎస్బిఐ బ్యాంకు దగ్గర మెయిన్ రోడ్డు నందు ఆటోను పట్టుకొని దాడులు నిర్వహిస్తూ, ఆటోను తనిఖీ చేయగా ఎలాంటి బిల్లులు అనుమతి పత్రాలు లేకుండా కిరాణా షాప్ సంబంధించిన వాటి వస్తువులు ఉన్నాయని తెలియడంతో వాటిపై 50 వేల రూపాయలు జరిమానా విధిం చారు. ఈ దాడులలో సేల్ టాక్స్ ఆఫీసర్ సీనియర్ అసిస్టెంట్ యాసిన్ ఖాన్, ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులకు హాజరు కానీ రైతులు ప్రజలు

## బ్రాహ్మణపల్లి గ్రామంలో రెవిన్యూ సదస్సు మళ్లీ నిర్వహించాలి
## ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్ మూలి మహేశ్వర రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సును ప్రైవేటు స్థలంలో నిర్వ హించిన అధికారులపై చర్యలు తీసుకో వాలని మున్సిపల్ కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి ఆర్డీవో చిన్నయ్య కు శు క్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆ ర్ఏ సొంత స్థలంలో రెవెన్యూ సదస్సును నిర్వహించడంతో ప్రజలు, రైతులు రెవిన్యూ సదస్సులకు హాజరు కాలేదని, మళ్లీ రెవెన్యూ సదస్సును గ్రామ నడిబొడ్డున నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను ఆయన కోరారు. వీఆర్వోకు ఫోన్ చేసి చెప్పినా కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వీఆర్వో పైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్డీవోకు తెలిపారు.

# డ్రమ్ సీడర్ పద్ధతిలో అధిక దిగుబడులు

## వ్యవసాయ సహాయకులు నరసింహారెడ్డి

వల్లూరు, మేజర్‌న్యూస్ : డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి విత్తినప్పుడు ఒక చదరపు మీటరుకు ఉండవలసిన మొక్కల సంఖ్య కచ్చితంగా ఉండటం వల్ల వరి దిగబడులు నాటు వేసిన వారి కన్నా అధికంగా ఉంటాయని కమలాపురం వ్యవసాయ సహాయకులు నరసింహారెడ్డి అన్నారు, శుక్రవారం మండల పరిధిలోని లేభాక గ్రామంలో రైతు సాగు చేస్తున్న డ్రమ్ సీడర్ వరి పద్ధతిని మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి తో కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల మూలంగా వర్షాలు సకాలంలో కురువక నాటు కోయడం మరియు నాటు వేయడం ఆలస్యం అవడం వల్ల వరిదేవబడును తగ్గుతున్నాయి దీనివలన నెల రోజులపాటు పెంచి నారు పీకి నాటు వేయడానికి అధిక ఖర్చు అవ్వడమే కాక నీటి వాడకం కూడా అధికమవుతుందన్నారు, ఈ నేపథ్యంలో డ్రం సీడర్ తో వరి సాగు చేయుట ఒక ప్రత్యామ్నాయ పద్ధతి అన్నారు, వర్షాలు ఆలస్యమైన నీరు సకాలంలో అందనప్పుడు కాలువల ద్వారా నీటి విడుదల ఆలస్యమైనప్పుడు ముదురు నార్లతో నాట్లు వేయడం జరుగుతుం దన్నారు, దీనివల్ల వరిలో దిగుబడులు గణనీయంగా తగ్గుతాయి



అలాంటి పరిస్థితుల్లో డ్రం సిడర్ పద్ధతి అణువుగా ఉంటుందన్నారు, సాల మధ్యలో యంత్రాలతో అంతర కృషికి వీలుంటుంది నాటు వేసిన వరికన్నా 5బి7 రోజులు ముందుగా డ్రమ్ సీడర్ తో వేసిన వరి కోతకు ముందు వస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు..

# చంద్రబాబుతోనే ప్రజలకు మంచి పాలన

## చిన్న శెట్టి పల్లెలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు



రాజుపాళెం,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని మండల టిడిపి నాయకుడు బయపు రెడ్డి సూర్య నరసింహారెడ్డి అన్నారు శుక్రవారం చిన్న శెట్టిపల్లి గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టిడిపి పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమం జరిగింది రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని సంక్షేమపథకాలు అందుతాయి అన్నారుఎమ్మెల్యేనంద్యాలవరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు ఎమ్మెల్యే సహకారంతో ఇంకా రాబోయే రోజుల్లో మరింత పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామన్నారు ఎన్నికల ఇచ్చిన ఆమె మేరకు అన్ని పథకాలు ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు వల్ల 5 లక్షలుప్రమాద బీమా కల్పించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ముక్క మల్ల హరిచంద్ర రెడ్డి గోపిరెడ్డి భాస్కర్ రెడ్డి బయపురెడ్డి చంద్ర నరసింహారెడ్డి ముక్కమల్ల మధుసూదన్ రెడ్డి ఎంసీ శ్రీకాంత్ రెడ్డి గౌరువినోద్ కుమార్ రెడ్డి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా యూత్ అండ్ సండే స్కూల్ క్రిస్మస్ వేడుకలు

కలసపాడు, మేజర్‌న్యూస్ :కలసపాడు మండల కేంద్రమైన కలసపాడు లో సగిలేరు నది ఒడ్డున ఉన్న పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు ఎస్పీజీ దేవాలయంలో ముందస్తు యూత్, సండే స్కూల్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ బండి సామ్యూల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన మార్గంలో నడవాలని ఆయన చూపిన ప్రేమ కరుణ దయ మహెూన్నతమైన కార్యముల గురించి వివరించారు. ఈ లోకంలో ఆయన ఎందుకు జన్మించారు అనే విషయం ప్రతి క్రైస్తవుడు తెలుసుకొని ఆయన మార్గంలో నడవాలని క్రీస్తు కలిగి ఉన్నటువంటి స్వభావాలు, మాదిరి గల జీవితం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని కోరారు. అనంతరం యూత్, సండే స్కూలు విద్యార్థులచే క్రీస్తు పుట్టుక నాటకం,సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో డీనరీ చైర్మన్ రెవరెండ్.ఆనంద్ బాబు,రెవరెండ్. ఆసీస్ గాబ్రియల్ బాబు, బేబీ సరోజ, రవి క్రీస్తు ధారి, సాల్మన్, దయామూర్తి,రత్న సుభాషిని, మోజెస్,రవి, అరుణ, సంధ్యారాణి, సరళ, కీర్తి కావేరి,డేవిడ్, ప్రసన్న,ప్రసాద్,కిషోర్,యెషయా,మనిరావు,కారు. జె.ప్రవీణ్ (చిన్ను),




ప్రవీణ్,సునిల్, రెవరెండ్ ఆర్థర్ ఇన్మన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 13 వంటగ్యాస్ సిలిండర్లు పట్టివేత



రాజంపేట, మేజర్‌న్యూస్ కడప విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి గీత వాణి ఆధ్వర్యంలో శుక్రవారం రాజంపేట పట్టణంలో దాడులు నిర్వహించి 3 హెూటలలో అక్రమంగా వినియోగిస్తున్న 13 వంటగ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకొని ఆ హెూటల్లో యజమానులపై కేసులు నమోదు చేశారు. మామూలుగా గృహాలలో సబ్సిడీతో వాడుకునే గ్యాస్ సిలిండర్లను తక్కువ ధరతో కొనుగోలు చేసి హెూటల్లో వినియోగించడం పరిపాటి అయింది. ఇలా వాడడం నేరమని అధికారులు పలుమార్లు హెచ్చరికలు జారీ చేసిన వినకపోవడంతో విజిలెన్స్ వారు దాడులు నిర్వహించి వంటగ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుంటున్నారు. శుక్రవారం వరకు రాజంపేటలో 13 సిలిండర్లు పట్టుకోగా ఇంకా వేట కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీపం టు పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారు. ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పొందేవారు తమ వద్ద మిగిలి ఉన్న గ్యాస్ను వ్యాపారస్తులకు తక్కువ రేటుతో విక్రయిస్తున్నారు. రెండు విధానాలు తప్పే కానీ వ్యాపారస్తులు వినియోగిస్తుండగా పట్టుకుంటేనే కేసు నమోదు చేయవచ్చు. పాత బస్సు స్టాండ్ లోని ఒక హెూటల్ నుంచి నాలుగు సిలిండర్లు రోడ్డు భవనాలు అతిథి గృహం సమీపంలోని ఒక హెూటల్ నుంచి 5, మరో హెూటల్ నుంచి నాలుగు సిలిండర్ లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

# తాగునీటి బోరులో పుష్కలమైన నీరు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మండలంలోని కోళ్లబైలు పంచాయతీ, వెంకటేశ్వరపురం నందు ప్రజల అవసరార్థం ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో వేసిన బోరులో పుష్కలంగా నీరుపడ్డాయి.దీంతో శుక్రవారం కోళ్లబైలు పంచాయతీ ఇంఛార్జ్ రాటకొండ శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో బోరులో మోటార్,పైపులు అమర్చి నీరు విడుదల చేశారు.బోరు నుండి నీరు చక్కగా రావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని వెంకటేశ్వరపురం వాసులు తనకు తెలియజేయగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషా దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి బోరు వేయించడంతో పుష్కలంగా నీరు పడ్డాయన్నారు. ఎమ్మెల్యే సహాయ, సహకారాలతో కోళ్లబైలు పంచాయతీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. అనంతరం స్థానిక ప్రజలు మాట్లాడుతూ తమ నీటి కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే, కోళ్లబైలు టిడిపి ఇన్చార్జ్ శ్రీనివాసులు నాయుడికి ధన్యవాదములు తెలియ జేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్‌సర్పంచ్ శ్రీనాథ్,మోహన్ రెడ్డి,రెడ్డి రాయల్, చలపతి,శివానంద నాయక్, రంగయ్య, పూర్ణేంద్ర,ఈశ్వరయ్య, శివన్న, ఆర్టీసీ రమణ, అమర, లోకి, జయరాం, శివ పాల్గొన్నారు.

# డాక్టర్ పొన్న యుగంధర్ సత్కరించిన యల్లటూరు



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేట మండలం శుక్రవారం రాజంపేట జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్)కు విచ్చేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ పొన్న యుగంధర్ రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియామకం అయినందున. రాజంపేటకు మెదటిసారి విచ్చేసిన సందర్భంగా ఆయనకు స్వాగతం పలికారు అనంతరం పూలమాల శాలువాలతో సత్కరించిన జనసేన నేత ఎల్లటూరు శ్రీనివాస రాజు అనంతరం ఇరువురి నేతలు మధ్య రాజకీయ అంశాలు గురించి చర్చించడం జరిగింది. కార్యక్రమంలో గంగాధర నెల్లూరు జనసేన పార్టీ ముఖ్య నాయకులు రాజంపేట జనసేన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లి ఎస్.ఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి




మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లి ప్రెస్‌క్లబ్ నందు మాల మహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధిత కుటుంబంతో కలిసి మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమల సుదర్శనం మాట్లాడుతూ పసుపులేటి రాజశేఖర్ ఫిర్యాదు చేయడానికి తంబళ్లపల్లి పోలీస్ స్టేషనుకు వెళ్తే ఎస్.ఐ రాజశేఖరను తీవ్రంగా కొట్టి గాయపరచడం హేమమైన చర్యఅని దుయ్యపట్టారు. గతంలో నిమ్మనపల్లి, తంబళ్లపల్లి లో టిడిపి కార్యకర్తలపైన ఉద్దేశపూర్వకంగా పోలీస్ స్టేషనులో బాధితులను కొట్టడం,బెదిరించడం రౌడీషీట్లు తెరుస్తానని బెదిరించడం ఇతనికి మామూలేనని, లాంటి పోలీస్ అధికారిపై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే సస్పెండ్ చేయాలని,లేని పక్షంలో డిఎస్పీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహి స్తామని హెచ్చరించారు. బాధితులపైనే దొంగతనం మోపి కేసులు నమోదు చేస్తున్నామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుని వద్దకు ఇద్దరు కానిస్టేబుల్ వచ్చి పైఅధికారులకు ఫిర్యాదు చేస్తే రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని,లాకప్ డెత్ చేస్తామని బెదిరిస్తున్నాడని బాధితులు వాపోయారు.ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే ట్రాన్స్ఫర్ చేస్తారని నన్ను ఏమి చేసుకోలేవని హేళనగా మాట్లాడటం, మహిళలను అసభ్యంగా మాట్లాడటం ఎస్పై మానుకోవాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తక్షణమే డిఎస్పి స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఏమల చంద్ర య్య గుండాల మనోహర్,మల్లెల మోహన్, లక్ష్మీపతి, అప్పయ్య, రమేష్, రమణ, ఎలక్ట్రిషన్ మోహన్,నారాయణ,రమణ తదితరులు పాల్గొన్నారు.

# 15 ఎర్రచందనం దుంగలు స్వాధీనం, 5 మంది స్మగ్లర్లు అరెస్ట్



రాజంపేట, మేజర్‌న్యూస్ రాజంపేట పట్టణంలోని శుక్రవారం డీఎస్పీ సుధాకర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం మధ్యాహ్నం ఒకటిన్నర సమయంలో పులంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అనంత సముద్రం పంచాయితీ లో బోటుమీద పల్లిలో 5 మంది ఎర్ర చందనం ముద్దాయిలు అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు.వారి వద్ద నుంచి 15 ఎర్ర చందనం దుంగలు , రెండు మోటార్ బైకులు, స్వాదీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎర్ర చందనం విలువ సుమారు 4 , 31,200 రూపాయలు గా తెలియచేసారు.వారిని రిమాండ్ కి తరలించి కోర్టు కు హాజరు పరచునట్లు డీఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ బి. వి. రమణ, పుల్లంపేట ఎస్ఐ మోహన్‌కుమార్, నందలూరు ఎస్ఐ వెంకటేశ్వర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఆదా చేద్దాం-భావితరాలకు భరోసానిద్దాం

### ట్రాన్స్కో డిఈఈ శివయ్య




కలికిరి మేజర్‌న్యూస్ : విద్యుత్ ఆదా చేద్దాం భావితరాలకు భరోసానిద్దాం అని ట్రాన్స్కో డి ఈ ఈ శివయ్య ప్రజలను కోరారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కలికిరి లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కలికిరి క్రాస్ రోడ్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, వాహనదారులు ఇంధనాన్ని పొదుపు చేసి, వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి సహకరించాలని, తద్వారా భావితరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ ముజ్బర్ రెహమాన్ ఈఆర్ ఓ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి అమిత్ షా దేశప్రజలకు క్షమాపణలు చెప్పాలి




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షాను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి తప్పించాలని బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం అమిత్ షా వ్యాఖ్యలపై బీఎస్పీ నాయకులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా గౌతమ్ కుమార్ భారత రాజ్యాంగ రచయిత,తొలి న్యాయశాఖ మంత్రి అయిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేయడమంటే భారత రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లేనన్నారు. దీనిపై ప్రధాన నరేంద్ర మోడీ స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు.అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా భారతదేశాన్ని ముందుకు నడిపిస్తున్నామని చెబుతున్న మోడీ తన మంత్రివర్గంలోని అమిత్ షా అంబేద్కరును అవమానపరిచే రీతిలో మాట్లాడటంపై నోరుమెదపకపోవడం దేనికి సంకేతమని విమర్శించారు. ఇప్పటికైనా అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తప్పించి, భారత ప్రజలకు క్షమాపణ చెప్పించాలని బీఎస్పీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.అనంతరం అమిత్ షా చిత్రపటాలను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున బిఎస్పి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరువు రహిత జిల్లాగా మార్చడమే ప్రధాన లక్ష్యం

### జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారిని వై ప్రసన్నలక్ష్మి

కలికిరిమేజర్ న్యూస్ : కరువు రహిత జిల్లాగా మార్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని మైక్రో ఇరిగేషన్ జిల్లా అధికారిణి వై ప్రసన్నలక్ష్మి సూచించారు. శుక్రవారం కలికిరి, పీలేరు , కేవీ పల్లి, వాల్మీకిపురం, కలకడ మండలాల రైతు సేవ కేంద్రం సిబ్బందికి మైక్రో ఇరిగేషన్ ప్రాథమిక సర్వే, అంతిమ తనిఖీలు వివిధ పంటలలో నీటి, ఎరువుల యాజమాన్యం పై కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి నందు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడ మైనది.ఈ కార్యక్రమంలో జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారిణి వై లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంనకు జిల్లా వ్యాప్తంగా మైక్రో ఇరిగేషన్ అమలుకు 30950 హెక్టర్ లు లక్ష్యంగా నిర్దేశించడమైనదని, నీటి వసతి కలిగిన ప్రతి రైతును గుర్తించి రిజిస్ట్రేషన్‌లు చేసి ప్రాథమిక సర్వేలు పూర్తి చెయ్యాలని, 5 ఏకరములు విస్తీర్ణం కలిగిన రైతులకు 90% రాయితీ, 10 ఏకరములు విస్తీర్ణం కలిగిన రైతులకి 70% రాయితీ కలదు అని తెలియచేశారు. అదే విధంగా డ్రిప్ ఇరిగేషన్ ద్వార పంటలు సాగు చేయడం వల్ల మొక్కలకి వివిధ దశలలో అవసరాన్ని బట్టి నీరు, ఎరువులు అందించడం వలన పంట ఏపుగా పెరిగి నాణ్యమైన దిగుబడులు వస్తాయని, రైతులకు పెట్టుబడులు తగ్గి నికరాదాయం పెరుగుతుందనీ తెలియ చేశారు. ప్రస్తుతం పరిసర ప్రాంతాల మండలాల్లో బొప్పాయి, కర్బూజ, టొమాటో పంటల సాగు చేస్తారు కాబట్టి అర్హత కలిగిన అందరి రైతులకి నమోదు చేసి ప్రాథమిక సర్వేలు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాథమిక సర్వే, అంతిమ తనికిల పై శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె మండల ఉద్యాన అదికారి ఈశ్వర ప్రసాద్ రెడ్డి, పీలేరు మండల ఉద్యాన ఆదికారి సుకుమార్ రెడ్డి ఎంఐడిసి హరి నారాయణ, ఎంఐఏ ఓ దుర్గయ్య, ఉమాదేవి , కెప్టెన్ కంపెనీ సిబ్బంది గంగరాజు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

కలికిరి మేజర్ న్యూస్ : గ్రామాలలో రెవెన్యూ సదస్సులతోనే భూముల సమస్యలు పరిష్కారం అవుతాయని డిప్యూటీ తాసిల్దార్ నవీన్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో నిర్వహిస్తున్న గ్రామ సదస్సులో భాగంగా శుక్రవారం మేడికుర్తి గ్రామం నందు గ్రామ రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సదస్సులో మేడికుర్తి గ్రామానికి సంబంధించి భూ సమస్యలపై 54అర్జీలు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యుడు బడకూరు జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ రైతు సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులు పరిష్కరించాలని ఏ ఒక్క రైతు కూడా భూ సమస్యపై ఇబ్బంది పడకుండా చూడాలని రైతులను కార్యాలయాల చుట్టూ పదే పదే తిప్పుకోకూడదని అందులకు రైతులకు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమానికి డిప్యూటీ తాసిల్దార్ నవీన్ కుమార్, మండల సర్వేర్ రెడ్డప్ప, ఎండోమెంట్ అధికారిని, వీఆర్వో శ్రీనివాసులు, మేడికుర్తి గ్రామ సర్పంచ్ నాగవేణి నాగేంద్ర, అటవీ శాఖ అధికారిని, సచివాలయ సిబ్బంది, ఏఎస్ఐ మధుసూదనాచారి, పోలీసు సిబ్బంది, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు పూర్ణచంద్రయాదవ్, రాఘవేంద్ర యాదవ్, రైతులు పాల్గొన్నారు.

# కదిలిన యంత్రాంగం

## సూర్య వార్తకు స్పందన



నందలూరు మేజర్ న్యూస్: శుక్రవారం నేటి దినపత్రిక సూర్య లో వచ్చిన కాలువల ఆక్రమణ తో జలమైన ఇండ్లు అనే కథనానికి రాజంపేట శాసనసభ్యులు అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి , ఆయనతోపాటు మండల తహశిల్దార్ అమర్నాథ్ ఆర్ అండ్ బి బంగ్లా వెనుక గల శ్రీకృష్ణదేవరాయ కాలనీ ని సందర్శించారు. ఈ సందర్భంగా అమర్నాథ్ రెడ్డి కాలనీలోకి వెళ్లి అక్కడ ఉన్న ప్రజలను పరామర్శించారు. ఎవరు భయపడాల్సిన పనిలేదని ఈ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరించేందుకు రాజంపేట సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని అక్కడ ప్రజలకు హామీ ఇచ్చారు. గత పది రోజుల నుండి ఈ సమస్యపై అధికారులు స్పందించక పోవడంతో సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి రాజంపేట శాసనసభ్యులు రావడంతో అక్కడ ప్రజలు కొంత ఊపిరి పీల్చుకున్నారు. ఆయనతోపాటు ఉన్న మండల తహసిల్దార్ వీలైనంత త్వరగా ఇరిగేషన్ శాఖ అధికారులు పిలిచి ఈ సమస్య పైన తగిన పరిష్కారం దిశగా తీసుకెళ్తానని ఎమ్మెల్యేకి చెప్పడం జరిగింది. కన్యకా చెరువు నీటి సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య మాట్లాడు తూ కాలవలన్నీ బుడిపోయిన్నాయి అని అప్పటికి మేము జెసిబి పెట్టి కాలువలు శుభ్రపరిచే నీటిని వదులుతున్నామని ఎమ్మెల్యేకి వివరణ ఇచ్చారు. అండర్ డ్రైనేజ్ పైపులను చెరువుకు నీళ్లు వెళ్లే కాలువలో పెట్టడం వల్ల కాలువలో వస్తున్న నీరు తిరిగి ఆ కాలనీలోకి పోతున్నాయని దీనికి పరిష్కారం అనేది పంచాయతీ వారు చేసిన తప్పిదమే అని ఆయన అన్నారు. కాలువ పక్కన నివసించే ప్రతి ఒక్కరూ తమ బాత్రూం పైపులను కాలువ లోనికి పెట్టుకోవడం అనేది ఎంతవరకు సమంజసం వారికే తెలియాలని ఆయన అన్నారు. ప్రస్తుతం చెరువు నిండితే కానీ కాలువలో నీరు తగ్గడం జరగదు, నీరు తగ్గితే కానీ ఈ సమస్యకి పరిష్కారం చూపులేని పరిస్థితి అని ఆయన ఎమ్మెల్యేకి వివరించారు.

# అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్

## తెదెపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



నందలూరు, మేజర్ న్యూస్ అభివృద్ధిపథంలో ఆంధ్రప్రదేశ్ నడుస్తుందని, గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి, ప్రతి గ్రామానికి రోడ్లు, నీరు, విద్యుత్తు పరిశుభ్రత పాటించేలా చర్యల చేపడుతున్నామని రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం నాడు నందలూరు మండలం, టి వి పురం నందు పర్యటిస్తూ ఆయన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలన అంటే దోచుకోవడం కాదని,ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసినప్పుడే నిజమైన పాలనా అనిపించుకుంటుందని, అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేందుకు పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వాన్ని చూసి ఆంధ్రప్రదేశ్ అభి వృద్ధి పదంలో ఎలా నడుస్తుందో తెలుసుకోవాలనీ ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్, పంచాయతీరాజ్ అధికారులు, సచివా లయ సిబ్బంది, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, తెలుగు అధికార ప్రతినిధి పరశురాం నాయుడు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్ర హ్మణ్యం నాయుడు, గ్రామ అధ్యక్షులు శ్రీనివాసులు,గోపాల్ రాజు,రామాంజి,గంగన్నపల్లె శ్రీనివాసులు,సురేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలపై 'ఉక్కుపాదం'

(మొదటి పేజీ తరువాయి)





మేరకు కదిలిన స్థానిక రెవెన్యూ యంత్రాంగం,ఆర్ అండ్ బీ అధికారుల ఫిర్యాదు మేరకు 11 మంది ఆక్రమణ దారులకు తాఖీదులు అందజేశారు. 15 రోజులు గడువు ఇచ్చిన అనంతరం సిక్స్ నోటీస్ ఇచ్చిన అధికారులు పోలీసుల సహకారంతో శుక్రవారం సంఘటన స్థలానికి చేరుకుని ఆక్రమ నిర్మాణాలను జేసీబీ యంత్రాలతో తొలగించారు. అయితే స్థానికులు కొందరు తమ నిర్మాణాలు తొలగించాలంటే ఎదురుగా ఉన్న మరికొన్ని అక్రమ నిర్మాణాలు తొలగించాలని ఎదురుతిరిగారు. తాసీల్దార్ భాగ్యలత,ఎస్సై రామ కృష్ణ సమన్వయంతో చాకచక్యంగా వ్యవహ రిస్తూ ఆక్రమణలను తొలగించారు. చివరగా మహాత్మ గాంధీ విగ్రహం చుట్టూ చికెన్ సెంటర్ల తొలగింపు, అక్రమ నిర్మాణాల తొలగింపుకు సంఘీభావంగా స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ అక్కడే ఉన్న గాంధీ మహాత్ముడి విగ్రహాన్ని నీటితో శుద్ధి చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని అక్రమణ దారుల నుండి కాపాడిన రెవెన్యూ,పోలీసు అధికారుల తీరుపై ప్రజలు ప్రశంశల జల్లులు కురిపిస్తున్నారు.

**అక్రమ నిర్మాణాల తొలగింపులో ఉద్రిక్తత**

గత ముప్పైసంవత్సరాలుగా ఆర్అండ్బీ స్థలంలో రేకుల షెడ్లు నిర్మించుకుని వ్యాపారాలు,నివాసాలు ఉన్న వారికి రేకుల షెడ్లు తొలగించాలని గత రెండు మాసాలుగా రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. వీటిని ఖాతరు చేయకపోవడంతో రెవెన్యూ అధికా రులు పోలీసుల సహకారంతో ఆక్రమణ నిర్మాణాలను తొలగించడానికి జీసీబీ యంత్రాలతో ప్రయత్నం చెయ్యగా,అక్రమ నిర్మాణదారులు తమ నివాసాలను తొలగించవద్దంటూ అడ్డుకున్నారు.స్థానికుడు ఒకరు రేకుల షేడ్ల పైకి ఎక్కి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుంటానంటూ పోలీసులను బెదిరిస్తూ హల్ చల్ చేశాడు.దీంతో పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ అతన్ని క్రిందకు దించి మందలించి పంపించివేశారు.


# అన్ని దానాలలో కల్లా అన్నదానం

## టీడీపీ జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయ రామిరెడ్డి



వేంపల్లి, మేజం న్యూస్: అన్ని దానాలలో కల్లా అన్నదానం గొప్పదని టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం తన తల్లి సింగా రెడ్డి జయమ్మ 4 వ వర్ధంతి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. స్థానిక పాత గండి రోడ్డు నందు గల మదర్ తెరిసా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు స్వీట్లు, పండ్లు, బ్రెడ్లు పంచి పెట్టారు. అనంతరం వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం సింగారెడ్డి జయరామిరెడ్డి మాట్లాడుతూ అన్ని దానాలలో కల్లా అన్నదానం గొప్పదని, కాబట్టి ప్రతి ఒక్కరూ దానగుణం అలవరచుకొని అనాథలకు అండ గా నిలబడాలని అన్నారు. అన్నదానం నిర్వహించడం వల్ల మన సమాజంలో పేదరి కాన్ని దూరం చేయడమే కాకుండా మనుషుల మధ్య ప్రేమ, సహాయ సహకారాలు పెరిగేందుకు కారణమవుతుందని అన్నారు. టిడిపి నాయకులు శివకృష్ణారెడ్డి, ఆదిత్యారెడ్డి, హరికుమార్‌రెడ్డి, వార్డుసభ్యులు వెంక టేష్, సురేష్, రాహుల్, గంగాధర్, నల్లమేకల రామాంజనేయులు పాల్గొన్నారు.

# దుంపలగట్టులో దొంగతనాలు



ఖాజీపేట, మేజర్ న్యూస్: ఖాజీపేట మండల పరిధిలోని దుంపలగట్టు గ్రామంలో దొంగలు గురువారం నాడు రాత్రి విజృంభించారు. దుంపలగట్టు గ్రామంలో గ్రామానికి చెందిన రెడ్డెం చంద్రశేఖర్ రెడ్డి మరియు సుధాకర్ రెడ్డి అనే వేరువేరు కుటుంబాల వ్యక్తుల ఇళ్ళల్లో దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు. బాధితులు కొత్తగా నిర్మించిన గుడి దగ్గర భజన చేసి పదకొండు గంటల సమయాన ఇంటికి వచ్చి పడుకున్నారు. అదను చూసిన దొంగలు ఇండ్ల సుధాకర్ రెడ్డి ఇంటిలోనికి పక్కన ఉన్న కిటికీ గుండా లోనికి ప్రవేశించి పడుకొని ఉన్న సుధాకర్ రెడ్డిని అతని భార్యను దాటుకొని బెడ్ రూమ్ లోకి వెళ్లి అక్కడ దాచిన 20 గ్రాముల బంగారు 20 వేల రూపాయల నగదును చోరీ చేశారు. అలాగే రెడ్డెం చంద్రశేఖర్ రెడ్డి ఇంటిలోనికి ప్రవేశించారు ఆ సమయంలో వారు ఇంటిపైన నిద్రిస్తూ ఉన్నారు. ఇదే అదునుగా భావించిన దొంగలు వారి ఇంటిలో 148 గ్రాముల బంగారు నాలుగు లక్షల ఇరవై వేల నగదును చోరీ చేశారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఖాజీపేట సీఐ మోహన్ తెలిపారు. త్వరితగతిన దొంగలను కనుగొని సాధ్యమైనంత తొందరగా సొత్తును రికవరీ చేయాలని బాధిత కుటుంబాలు విలపిస్తున్నారు.

# ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలి

## కడప వ్యవసాయ శాఖ సంచలకు శంకర్ నాయక్



వల్లూరు, మేజర్ న్యూస్ : ఎరువుల దుకాణం దారులు ఎరువులు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మరాదని కడప వ్యవసాయ శాఖ సంచలకు శంకర్ నాయక్ అన్నారు, శుక్రవారం మండల పరిధిలోని వల్లూరులో ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఎరువుల దుకాణాల్లో రిజిస్టర్లను పరిశీలించారు, అలాగే గోడౌన్లో ఉన్నటువంటి ఎరువుల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల నిలువలు ఈ ఫోర్స్ మిషన్ నిల్వలు స్టాక్ రిజిస్టర్లో బ్యాలెన్స్ వ్యత్యాసం లేకుండా చూసుకోవాలని తెలిపారు, వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు మాత్రమే అమ్మాలన్నారు, ప్రతి ఒక్క ఎరువుల దుకాణదారుడు షాప్ నందు స్టాక్ బోర్డు నందు ఎరువుల ధరలను రాయాలన్నారు

## వైయస్సార్సీపి ఆర్టిఐ విభాగానికి జిల్లా అధ్యక్షులుగా వెల్లాల రామకృష్ణారెడ్డి నియామకం



కడప, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్సిపి జిల్లా అనుబంధ విభాగాలైన సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షునిగా ప్రముఖ న్యాయవాది, వెల్లాల రామకృష్ణారెడ్డిని నియమించినట్లు తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్సీపి పార్టీకి చేసిన సేవలను గుర్తించి నా మీద నమ్మకంతో ఈ పదవికి నన్ను నియమించినందుకు వైఎస్ఆర్సిపి జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథ్ రెడ్డికి, కడప ఎంపీ అవినాష్ రెడ్డికి, మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషాకి, నగరం మేయర్ సురేష్ బాబుకు నా తోటి కార్పొరేటర్ల అందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అలాగే మమ్మల్ని గుర్తించి పదవి ఇచ్చినందుకు ఎల్లవేళల తమవంతు కృషి చేస్తామని 44వ డివిజన్ కార్పొరేటర్ వెల్లాల హేమలత డివిజన్ ఇంచార్జ్, ప్రముఖ న్యాయవాది వెల్లాల రామకృష్ణారెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ ఆశయం గణం ఆచరణలో శూన్యం

## చిట్వేలి మండలంలో ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాల నిర్వహణపై తీవ్రస్థాయిలో విమర్శలు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం లో ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలను ఏర్పాటుచేసి పట్టణాలలో గ్రామాలలో పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇచ్చి తిరిగి ఆ చెత్తను ఎరువుగా మార్చి రైతులకు అందజేయాలనే సంకల్పంతో ఏర్పాటు చేశారు ఇలాంటి ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసి ఉన్నప్పటికీ కూడా చిట్వేలి మండలంలో ఎక్కడ కూడా ఒక్కటి కూడా పనిచేసిన దాఖలు లేవు ప్రభుత్వం యొక్క ఆశయం గొప్పదే అయినప్పటికీ దాన్ని ఆచరించవలసిన అధికారులు ఆచరించకపోవడం వల్ల ప్రభుత్వ ఆశయాలు నీరుగారి పోతున్నాయి లోపం ఎక్కడ ఉందో తెలియదు కానీ ప్రభుత్వం నుంచి నిధులు లేక అలా జరిగిందా లేక అధికారుల అలసత్వం కారణము తెలియడం లేదని ప్రజలు వాపోతున్నారు కొన్ని గ్రామాలలో అయితే ఊరు బయట ఉండడం వలన మందు బాబులకు ఇవి అడ్డాలుగా మారాయి సంబంధిత పంచాయతీ కార్యదర్శులు చెత్త సేకరణ కేంద్రాలు పర్యవేక్షించవలసిన అవసరం లేదా అనేది ప్రశ్నార్థకంగా ఉంది ప్రభుత్వం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం ప్రవేశపెట్టి ప్రజలు లోకి పరిశుభ్రత గురించి అవగాహన కల్పించే ఉద్దేశంతో కార్యక్రమాలు చేపడుతూ ఉంటే చిట్వేలి మండలంలో ఎస్ డబ్ల్యు పి సి లు పనిచేయడం లేదు ప్రభుత్వ ఆలోచన బాగానే ఉన్నప్పటికీ వాటి సేకరణ కోసం ఏర్పాటు చేసిన మెటీరియల్ కూడా ఇంకా కొన్ని పంచాయితీలలో ప్రజలకు పూర్తిగా పంపిణీ జరగలేదు అని విమర్శలు ఉన్నాయి గ్రామాలలో పరిశుభ్రతను పాటించడానికి బ్రాండ్ అంబాసిడర్ ను కూడా నియమించుకోవడం జరిగింది బ్రాండ్ అంబాసిడర్లకు పరిస్థితి ఏంటి వారు కార్యక్రమాలను సజావుగా నిర్వహిస్తున్నారా అనే దాని పైన కూడా విమర్శలు ఉన్నాయి ప్రభుత్వం నుండి వారికి జీతభత్యాలు అందడం లేదని విశ్వసనీయ సమాచారము అందుకు వారు కొన్ని పంచాయతీల్లో కార్యక్రమాలు కూడా దూరంగా ఉన్నట్లు తెలుస్తున్నది ఏది ఏమైనప్పటికీ ఎస్ డబ్ల్యు పి సి ల పనితీరుపై ఉన్నతాధికారుల తక్షణమే దృష్టి ఉంచి వాటిని సజావుగా జరిగేటట్లు చూస్తారని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు సంబంధిత అధికారిని వివరణ అడగగా ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలను కచ్చితంగా వాడుకలోనికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని వాడుకులోనికి తీసుకు వస్తామని తెలియజేశారు


## అంబెడ్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూమ్ శాఖ మంత్రిని వెంటనే భర్తరఫ్ చేయాలి

### ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక ప్రతినిధులు డిమాండ్



కలసపాడు, మేజర్‌న్యూస్: ప్రపంచ మేధావి మహెూన్నత వ్యక్తిత్వం కలిగిన బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కీర్తి ప్రతిష్టలు గురించి దేశ దేశాల లో కొని యాడుతూ ఉంటే కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు క్షమించ రానివని వెంటనే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆంద్ర ప్రదేశ్ దళిత వేదిక కడప జిల్లా అధ్యక్షుడు చిన్న ఓబిగండ్ల, ఓబయ్య ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రటరీ యోహాను, కలసపాడు మండల కార్యదర్శి ఎం యేసురత్నం , సిపిఐ మండల కార్యదర్శి యర్రా బల్లె ప్రసాద రావు, దళిత నాయకుడు జనార్దన్ మద్దూరి యేసయ్య,పోరుమామిల్ల మండల కార్యదర్శి ఎల్.రాముడు ఆనంద్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రైతులభూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు





చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులను స్పెషలాఫీసర్ గురు ప్రకాష్ ఆధ్వర్యంలో తాసిల్దారు మోహనకృష్ణ అధ్యక్షతన మార్గోపల్లిలో రెవెన్యూ సదస్సు జరిగింది స్పెషలాఫీసర్ మాట్లాడుతూ రైతులు రెవెన్యూ ఆఫీసుల చుట్టూ రాకుండా రెవెన్యూ అధికారులు గ్రామాలకు వెళ్లి రైతుల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుంది అన్నారు తాసిల్దార్ మోహనకృష్ణ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే వారికి న్యాయం చేయడం జరుగుతుందని అలాగే ఎప్పటికప్పుడు వీఆర్వోలకు మండల సర్వేలకు ఆదేశాలు జారీ చేస్తూ ఆలస్యం చేయకూడదని హెచ్చరిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు తాసిల్దార్ స్థాయి పరిధిలో వచ్చే సమస్యలన్నింటికీ కూడా అతి తక్కువ కాలంలోనే పరిష్కారం చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ పరిధిలోకి వెళ్లే అంశాలను వెంటనే నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్గోపల్లి సర్పంచ్ మరియు మండల సర్వేరు వీఆర్వోలు వీఆర్ఏలు నాయకులు సుధీర్ కుమార్ రెడ్డి గాల శివారెడ్డి పెంచల్ రెడ్డి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## భుజంగేశ్వర దేవాలయంలో చోరీ కేసులో అరెస్టు



రైల్వే కోడూరు (రూరల్)మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలో ఉన్న శ్రీ భుజంగేశ్వర దేవాలయంలో 2024 డిసెంబర్ 9వ తేదీన స్వామి వారి ఉండి పగులగొట్టి 66 వేల నూటా ముప్పై రెండు రూపాయలును చోరీ చేసినట్టు తెలిపారు. ఈ కేసు ఎస్పీ, డిఎస్పీ,సూచనలు మేరకు స్థానిక సిఐ హేమ సుందర్ రావు ఆధ్వర్యంలో రైల్వే కోడూరు ఎస్సై ఐ నవీన్ తన సిబ్బందితో ఈ కేసులోని ముద్దాయిలును బొమ్మవరం క్రాస్ వద్ద అరెస్టు చేసి వారి వద్ద ఉన్న 66 వేల 132 రూపాయలు ను స్వాధీనం చేసుకుని, కోర్టు నందు హాజరు పెట్టినట్లు పోలీసులు తెలిపారు. వీరిలో అరెస్టు అయిన కొమ్మాలపాటి గోవర్ధన్, మల్లిబోయన శివకుమార్‌గా గుర్తించారు. గోవర్ధన్‌పై గతంలో నెల్లూరు, కృష్ణా జిల్లాలలో 32 కేసులు నమోదు అయినాయని ఎస్సై నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నవీన్‌తో పాటు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకలో పాల్గొన్న తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: చక్రాయపేట మండలం కే.రాజు పల్లి గ్రామానికి చెందిన లోమడ జగన్ మోహన్ రెడ్డి కుమారుడు కలాదర్ రెడ్డి వివాహము బద్వేల్ టౌన్ కు చెందిన భవితతో శుక్రవారం వేంపల్లిలో మధు రెడ్డి కళ్యాణ మండపంలో జరిగింది. మాజీ రాజ్య సభ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న, వినయ్, రాజు తదితరులు వివాహ వేడుకలో పాల్గొనీ వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాలలో భార్యాభర్తల బంధం అతి పవిత్రమైనదని అన్నారు. వివాహం ఈ బంధానికి చట్ట భద్ధత,సామాజిక భద్రత కలిపిస్తాయన్నారు.

## నేడు మాజీ సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు



అట్లూరు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నేడు ఉదయం 11 గంటలకు అట్లూరు క్రాస్ రోడ్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం జరుగుతుందని కేక్ కటింగ్ కార్యక్రమం ఉంటుందని మండలంలోని వైసిపి నాయకులు , కార్యకర్తలు , ప్రజాప్రతిని ధులు వైయస్సార్ అభిమానులు, జగనన్న అభిమానులు ప్రతి ఒక్కరు తరలివచ్చి జగనన్న బర్తడే వేడుకల్లో పాల్గొనాలని అట్లూరు మండల వైసీపీ మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు

## ఆల్ ఇండియా కేరళ ట్రెక్కింగ్‌కు చిట్వేలి ఎన్సిసి విద్యార్థి ఎంపిక



చిట్వేలి మేజర్ న్యూస్ అన్న మయ్య జిల్లా చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి ట్రూప్ విద్యార్థి పులి దిలీప్ కుమార్ ఆల్ ఇండియా కేరళ ట్రెక్కింగ్ యాత్రకు ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఏబీ ఎన్ ప్రసాద్, ఎన్సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజ శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుండి 28 వరకు క్యాడెట్ దిలీప్ కుమార్ జాతీయస్థాయిలో కేరళలో జరిగే ట్రెక్కింగ్లో పాల్గొంటారని తెలిపారు. జాతీయస్థాయి శిబిరానికి ఎంపిక అవ్వడం పట్ల పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.